సాయంకాలం ఆరయింది –

ఆరుబయట వాలుకుర్చీలో కూర్చుని ఆకాశంవంక చూస్తున్నారు మాధవయ్యగారు –పగటి వెలుగింకా పూర్తిగా తగ్గిపోలేదు – గూటికిపోయే వేళయ్యింది కాబోలు. పక్షులు బారులు బారులుగా ఆకాశంమీద ఎగురుతూ పోతున్నాయి.

మనుగడకోసం ఓ "గూడు"నిర్మించుకునే తాపత్రయం చాల ప్రాణుల్లో కన్పిస్తుంది – ప్రాణికోటిలో మేధాశాలి అయిన మానవుడు యీనాడు తన మేధస్సు ఉపయోగించి ఆకాశాన్నంటే కట్టడాల్ని నిర్మిస్తున్నాడు. అయితే విజ్ఞానమూ, నాగరికత పెరిగిన యీరోజుల్లో కూడ అద్దెయిళ్లలో అగచాట్లు పడుతూన్న వారూ, చెట్ల నీడనే జీవితాల్ని గడిపేసుకునేవారూ ఎందరో వున్నారు – దీనికి కారణం మనిషికీ మనిషికీ మధ్య నిరంతరం పెరిగిపోయే అడ్డుగోడలే – ఆ అడ్డుగోడలకు పునాది డబ్బు!

మాధవయ్యగారి ఆలోచనలు ఎక్కడెక్కడికో పోతున్నాయి – ఇన్నాళ్లకు తన కలలు ఫలించాయి – తనకూ ఓ గూడు ఏర్పడింది. సంతృప్తిగా ఇంటివైపోమారు చూసుకున్నారు మాధవయ్యగారు – ఈ యిల్లంతా తను దగ్గరుండి కట్టించాడు ఇటుక, యిసుక, రాయి అన్నీ దగ్గరుండి తనే కొన్నాడు – కూలీల్తో కూలిగా పని చేశాడు–డబ్బొక్కటే సుందరానిది గాని శ్రమంతా తనదే

అందుకే అంత మమకారం; సంతృప్తి

తన తాతలూ, తండ్రులూ అంతా అద్దె యిళ్లలోనే జీవితాల్ని గడిపేశారు కానీ తనలా సంతృప్తి పడలేకపోయాడు తనకంటూ ఓ యిల్లు వుండాలనే కోర్కె యీనాటిదా? చిన్ననాడే బలపడింది. ఆ కోర్కె తన మనసులో నానాటికి బలపడి మరింత తీవ్రమైంది చివరికి యిన్నాళ్లకు. ఓ యింటిని నిర్మించగలిగాడు.

స్వంతిల్లు, ముందు జాగాలో పూల మొక్కలు, మధ్యలో కూర్చొని సాయంకాలాలు గీతాధ్యయనం బాగానే వుంటుంది– కానీ ..

మాధవయ్య గుండెలు ఒక్కమారు బాధతో బరువెక్కాయి కాస్సేపటికి తేరుకొని, గుమ్మంలోంచి హాల్లోకి దృష్టి సారించారు ప్రయాణ సన్నాహంతో ఇల్లు సందడిగా వుంది కొడుకు సుందరం బెడ్డింగు చుడుతున్నాడు పెట్టె సర్దుతోంది కోడలు– గదంతా సామానుతో చిందరవందరగా వుంది

'ఏమిటీ చీకట్లోనే కూర్చుండి పోయారేం. వీధిలైటన్నా వేసుకోకపోయారూ' అంటూ వచ్చింది మాణిక్యం.

'ఎందుకూ వెన్నెల ఎట్లాగూ వస్తుందిగా' ఏదో గొణిగారు మాధవయ్యగారు

ఆవిడమళ్లీ వంటింట్లోకి వెళ్లిపోయింది

రెండురోజుల్నించీ వంటింట్లోనే సతమతమైపోతోంది మాణిక్యం సుందరానికిష్టమైన చక్కిలాలు, సున్నుండలూ చేసి డబ్బాలకెత్తింది. ఊరగాయల్ని చిన్న చిన్న జాడీల్లో పర్దింది. కొడుకంటె ఆమెకు ఎనలేని ప్రేమ – ముగ్గురాడపిల్లల మధ్య కలిగిన ఒక్కగానొక్క మగ కుర్రాడు మరి! వాడి పుట్టుక, చదువు, ఉద్యోగం యింత వరకూ అన్నీఉన్న వూళ్లోనే జరిగిపోయాయి. స్వంత తెలివితేటల్తోనే బేంకులో ఉద్యోగం సంపాదించుకున్నాడు ఇన్నేళ్ల తర్వాత యిప్పుడు ప్రమోషన్ మీద దూరంగా వెళ్లిపోతున్నాడు 'అక్కడిభాష, మనుషులూ, వాతావరణం అన్నీ కొత్తే – ఎలా నెగ్గుకొస్తాడో ... ?' అని దిగులు పడుతుందావిడ.

గోడ గడియారం ఏడుగంటలు కొట్టింది.

మరో రెండు గంటల్లోనే ట్రైను. మళ్ళీ ఎన్నాళ్ళకో కొడుకుని చూడ్డం! మాధవయ్యగారి మనసును దిగులావరించింది

'భోజనాలు పెట్టేస్తున్నాను, లేవరూ' మాణిక్యం వచ్చి పిల్చింది ఆకలి లేకపోయినా లేచి, కాళ్ళూచేతులూ కడుక్కున్నారాయన. భోజనం చేస్తున్నంతసేపూ ఏన్నో జాగ్రత్తలు చెబుతూనే వున్నాడు సుందరం

'డబ్బు విషయమై బాధపడొద్దు మీ కెప్పుడు అవసరమైతే అప్పుడు ఉత్తరం రాస్తే పంపిస్తా' అని హామీ యిచ్చేడు.

'అనవసరమైన బెంగలు పెట్టుకుని ఆరోగ్యం పాడుచేసుకోకు' అంటూ తల్లిని హెచ్చరించాడు.

భోజనమయ్యాక మళ్ళీ యధాస్థానంలో కొచ్చి కూర్చున్నారు మాధవయ్యగారు. గాలి చల్లగా వీస్తూంది–ఉండుండి సన్నజాజి తీగమీంచి కమ్మని పరిమళం కూడ నాసికారంధ్రాల్ని తాకుతోంది జాజితీగ నిండా గుత్తులు గుత్తులుగా పూలు ఆ పూలు చూస్తూంటే పెద్దకూతురు సీతామహాలక్ష్మి గుర్తుకొస్తుంది.

పెళ్ళయి, ముగ్గురు పిల్లల తల్లి అయినా సరే తండ్రి మీద మమకారం కొద్దీ ఏడాదికో మారు వస్తూనే వుంటుంది చూచిపోడానికి. రవికలగుడ్డ తప్ప ఏమిచ్చినా తీసుకోదు.

'పెంచి, చదువులు చెప్పించి, కట్నాలిచ్చి పెళ్ళిళ్ళు చేసి మా జీవితాలకో దారి చూపించారు. ఇంకా ఎందుకు నాన్నా యివన్నీ? ఈ స్థితిలో మేమే మీకివ్వాలి' అనేది

ఆ మాటలకు కళ్లంట నీళ్ళు తిరుగుతాయి తల్లిదండ్రులపై పిల్లలకామాత్రం అభిమానముంటే యింక కావల్సినదేముంటుంది?

ఇల్లు యింకా పూర్తవకముందే ఓ జాజి తీగను తెచ్చి బాల్కనీలోకి ప్రాకేట్టు పాతి, చుట్టూ పుల్లలతో కంచె వేసింది

'ఈ చెన్నంగీ, కేరళా కొబ్బరీ మంచివి నాన్నగారూ. మంచి దిగుబడి వుంటుంది' అంటూ నాలుగు కొబ్బరి మొక్కల్ని తెచ్చి నాలుగువైపులా నాటింది రెండో అమ్మాయి వనజ వనజ కన్నీ తల్లి పోలికలే కుదుపుగా పొదుపుగా సంసారాన్ని చేస్తుంది 'ఈ పూల మొక్కలకేంగాని; వేల బాగుచేయించుకుని నాలుగు కూరవిత నాలేసుకుంటే అవసరాని కుంటాయి' అని ఓ సలహాకూడ యిచ్చింది.

ఎవరి సలహానూ తీసెయ్యలేదు తను. అయితే ఇల్లు పూలమొక్కలతోనూ, పళ్ళ చెట్లతోనూ కళకళలాడితే సరిపోదు. పిల్లాపాపలతో నవ్వుతూ, కేరింతలతో నిత్యం నందన వనంలా వుండాలి అప్పుడే ఆనందం!

కానీ కోరుకుంటున్న కొద్దీ తన కటువంటి ఆనందం మిగిలకుండాపోతోంది

బరువుగా నిట్టూర్చేరు మాధవయ్యగారు.

అప్పుడే యింటిముందు రెండు ఆటోలు ఆగేయి.

సామాను ఒకటీ ఒకటీ ఆటోల్లో జేరవేస్తున్నారు.

'నాన్నా ఒక్కమారిలా వస్తారా' పిలిచేడు సుందరం

వాచీ చూశారు. మరో అరగంటలో ట్రైను స్టేషన్ వదిలేస్తుంది.

కొడుకు, కోడలూ తన కాళ్ళకి నమస్కరిస్తూంటే దుఃఖం ఆగలేదు మాధవయ్యగారికి ఎంత కఠినంగా గుండె నిబ్బరంగా వుందామనుకున్నా కళ్ళలో నీళు సుళ్ళు తిరుగుతూనే వున్నాయి. మాణిక్యమ్మగారి సంగతి సరేసరి!

'మరీ ఏమిటమ్మా మీరు? చిన్నపిల్లలమా ఏమన్నానా? విదేశాలకు పోయి కొన్నియేళ్ళు గడిపేస్తున్నారీరోజుల్లో, ఈ దేశంలోనే మరో రాష్ట్రంలో మరో వూరు అంతేగా! పైగా సెలవులూ లీవ్‌ట్రావెల్ కన్సెషన్లూ వుండనే వున్నాయి – వస్తూ వెళ్తూనే వుంటాము' సుందరం మాటలకు కాస్త వూరడిల్లింది మాణిక్యమ్మ.

'ఉత్తరాలు రాస్తుండరా' ఆమె మాటలకు తలూపేడు సుందరం.

జీవితం

గడిచిన పతి దినం
అనుభవాల సోపానం
వచ్చే ప్రతి ఉదయం
ఆశల తోరణం
జనించే పతి క్షణం
ఉజ్వల తరంగం

కె. అయ్యప్పనాయుడు

'వాడికి తీరిక కుదరకపోతే నువ్వు రాయవమ్మా నిర్మలా'

'అలాగే' అంది నిర్మల, గేటు దాటుతూ.

ఆటోలు కదిలి వెళ్ళిపోయాయి

కాస్సేపు గేటుదగ్గిరే నిలబడి వెనుదిరిగి యధాస్థానానికొచ్చి కూర్చున్నారు మాధవయ్యగారు.

మాణిక్యమ్మగారు మౌనంగావంటింట్లోకి వెడిచారు

క్షణం క్రితంవరకూ సందడిగా వున్న యిల్లు ఒక్కమారు నిశ్శబ్దమైపోయింది – గాలి స్తంభించిందేమో ఆకుల కదలిక కూడ ఏక్కడాలేదు–వెన్నెల మసగ మసగ్గా వుంది.

ఇంటివంకొకసారి చూశారు మాధవయ్యగారు–మసగ వెన్నెట్లో పాలరాతి మేడలా మెరిసిపోతోంది

అయితే తను కోరుకున్నదేమిటి? సాధించినదేమిటి? ఈ ఒంటరితనమూ, ఈ నిశ్శబ్ద జీవితమేనా తను కోరుకున్నది? ఈ గూడు కోసమేనా తను కలలు కన్నదీ? మాణిక్యంతో తన పెళ్ళి నిశ్చయమైనపుడు అత్తవారన్నారు, 'కట్నం పెద్దగా యిచ్చుకోలేకపోయినా మాకున్నదాంట్లోనే ఓ చిన్న స్థలం యిల్లు కట్టుకునేందుకు యివ్వగలం' అని

అప్పుడు నిజంగానే సంతోషం కలిగింది– ఎంత తీసుకున్నా కట్నండబ్బు ఎన్నాళ్ళుండిపోతుంది? అదే నిజమైతే తన చిరకాల వాంఛకు పునాదిరాయి పడ్డట్టే

ఏన్ని వాగ్దానాలు చేసినా, ఎంత అభిమానమున్నా మధ్యతరగతి కుటుంబాలు మరి! పెళ్ళి ఖర్చులూ, అప్పులూ, వడ్డీలూ, తాకట్లూ .. మొత్తానికి ఉన్న స్థలాన్ని అమ్మేసుకున్నారు వాళ్ళు.

'మా వాళ్ళు మిమ్మల్ని నమ్మించీ అన్యాయంచేశారు' అనేది మాణిక్యం

'పోనీలే – అయాచితంగా ఒకరి ఆస్తి అనుభవించే రాత మనకి లేదు' అన్నాడేతప్ప నిరుత్సాహపడలేదు

ఆ తర్వాత కూడ తోటి వుద్యోగస్తులూ, స్నేహితులూ ఇళ్లస్థలాలు కొనుక్కున్నప్పుడు కూడ మనసులో కోరిక వున్నా సాగిలేక పోయాదు కారణం అప్పటికే పెద్దపిల్ల పుట్టడం ఇంటద్దెలతోసహా అన్ని ఖర్చులూ పెరగడం–

రెండో [illegible] కూడ మరోమారు

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్సుస్పెషలిస్ట్.
వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్,
టి బి రోడ్, తెనాలి
ఫోన్ : 3700 & 4010.

సినీతారలు
మీకు నచ్చే నలుగురి తారల సెక్సు ఫొటోసెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటీ,నటుడి ఫొటో సెట్ 5 రూ
నటీనటుల అడ్రసులుగల డైరీ 2 రూ.
కావలసినవారు MO చేయండి.
వై.కె.మూర్తి,
దాసరివారివీధి, విజయవాడ-2.

మీకు బేబి/బాబు కావాలా

ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలలో విరక్తి చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు ఉచిత వివరములకు:
శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయం వీధి, తెనాలి—2 | 2వ లైను, కెదారేశ్వరపేట, విజయవాడ-3

గూడు

అవకాశమొచ్చింది చవగ్గా స్థలాల్ని కొని పంచుకుంటూ స్నేహితులు తనను కూడ బలవంతం చేశారు అయినా తనకు అప్పుడూ అదే సమస్య డబ్బు సమస్య! తనవంటి సామాన్య ఉద్యోగస్తుడికి నాలుగువేలంటే మాటలా ? ప్రావిడెంట్ ఫండు తలో కొంత తీసి, కొంత అప్పుచేస్తేనో అనే ఆలోచన కూడ వచ్చింది కానీ మాణిక్యమే అందుకు పడనియ్యలేదు

"పోనిద్దురూ రోజులు గడిచిపోతున్నాయిగా మనకా గతి లేదనుకుందాం—ఇన్ని అప్పులు చేసి స్థలంకొన్నా, యిప్పట్లో మనం యిల్లుకట్టలేం ఈలోగా జీతంలో యీ అప్పుల కోతలూ, వడ్డీలూ మొదలైతే యీ పాటి తిండికే మొహం వాచిపోతాం"

మాణిక్యం మాటలు నిజమే అనిపించాయా క్షణాన బొత్తిగా జీతంమీద గడిచే జీవితాలు మరి! ఆతర్వాత వరసగా కొడుకూ, కూతురూ పుట్టుకొచ్చారు

తనలోని కోర్కె కోర్కెగానే వుండిపోయింది గాని అందని ద్రాక్షలా పుల్లనకాలేదు

తన అభిప్రాయాన్ని తెల్పుకున్న మాణిక్యం మాత్రం అంటుండేది.

'పోనిద్దురూ, ఏమి యిళ్ళు. ఏం లోకం పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారా వాళ్ళ చదువులూ, తిళ్ళూ, బట్టలూ, పెళ్ళిళ్ళూ—ఇవి చూడాలా? అప్పట్లోనే స్వంతం జతపరిచి వుంటే ఇప్పుడు యిల్లుకట్టే తాపత్రయంలో వుందుం ఆ ఇటుకలమీద, సిమ్మెంటు యిసకమీద వెచ్చించేది పిల్లలకోసం ఖర్చు చేస్తే వాళ్ళ జీవితాలైనా బాగుపడతాయి ఎక్కడుంటే వెళ్ళిపోవు రోజులూ? అన్యాయంగా పైసాకూడా ఆర్జించలేని మనలాంటి వాళ్ళకి ఇళ్ళెలా సమకూరుతాయండీ?'

మాణిక్యం మాటలో ఎంత ముందుచూపున్నదీ యిప్పుడు అర్థమౌతోంది

'జీవితాన్నెంత తేలిగ్గా తీసుకుంటే బ్రతుకంత హాయిగా గడుస్తుందోయ్' అనేవాడో స్నేహితుడు.

కానీ యే ఆశయాలూ, ఆశలూ లేని జీవితం విరర్థకమనిపించేది తనకు

ఆశలమాటెలావున్నా తనకున్న ఆశయాల మూలంగానే పిల్లల్ని పెంచి, చదువులు చెప్పించి వాళ్ళకి మంచి జవితాన్ని యివ్వగలిగేడు

ఆ సంతృప్తి చాలు!

సుందరం ఉద్యోగంలో చేరిన మూడేళ్ళ తర్వాత ఓరోజు తనతో ఓ విషయాన్ని కదలేశాడు మళ్ళీ ఆశను రేపాడు.

తోటి వుద్యోగులంతా కోపరేటివ్‌గా స్థలం కొనుక్కుంటున్నారట— 'మనంకూడ ఓ చిన్న స్థలం తీసుకుంటే బావుంటుందేమోనని నా అభిప్రాయం నాన్నా' అన్నాడు అప్పటికి సుందరానికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం వారిచ్చే లోనుకు ఎలిజిబిలిటీ రాలేదు – తనూ రిటైరై ఏడాదైంది ప్రావిడెంట్ ఫండూ, గ్రాట్యూటీ అన్నీ కలిపి బేంకులోనే వేసి వుంచాడు ఉన్నది ఒక్క ఆడపిల్ల— దాని పెళ్ళి చేసేస్తే తనబాధ్యత కొంత తీరిపోతుంది— తన జీవితం గడవటానికి పెన్షన్ డబ్బులు చాలు

ఆ సమయంలో సుందరం స్థలం విషయం ప్రస్తావించడం కాస్త ఆలోచింపచేసింది

కొనవూపిరితో నున్న కోర్కె మళ్ళీ నిలదొక్కుకుంది— బాగా ఆలోచించాక, 'ఫర్వాలేదు తనిప్పుడు కొనగలడు—' అనే ధైర్యం వచ్చింది-

ఏ కళనుందో మాణిక్యం కూడ అందుకు అడ్డు చెప్పలేదు

స్థలంకొన్న రెండేళ్ళకు సుందరానికి లోను శాంక్షనైంది – ఇల్లు రెండు పోర్షన్లుగా కట్టి ఒకటి అద్దెకిచ్చి ఒకదాంట్లో తాముంటే బావుంటుందన్నాడు సుందరం— కానీ తనే అందుకు ఒప్పుకోలేదు ఇన్నాళ్ళూ యీ అద్దెలూ బాధలూ ఎలాగూ తప్పలేదు— కట్టుకునే స్వంతిల్లైనా పెద్ద పెద్ద గదులతో తామొక్కరే వుండేట్టుగా వుండాలని పట్టుపట్టాడు— సుందరంకూడ ఏం మాట్లాడలేదు

రెండు పడగ్గదులూ, వంటగదీ, అతిథుల కోసం ఓ గదీ, ముందు హాలూ తను అనుకున్న విధంగానే యింటి ప్లాను గీయించాడు.

ఇల్లు సగం అయ్యేసరికి అఖరమ్మాయి అరుణకి సంబంధం కుదిరింది రెండుమూడు నెలల్లోనే పెళ్ళి జరిగిపోవాలని పట్టుబట్టేరు అబ్బాయి తరుపువాళ్ళు

(60వ పేజీ చూడండి)

మాధవయ్యగారి మారు చాల నిరుత్సాహ పడిపోయారు స్వంతింట్లో కూతురి పెళ్ళి జరిపించాలని మనసులో కోరిక. కానీ తప్పని పరిస్థితి- స తవ్‌లోనే పెళ్ళిచేసి కూతుర్ని అత్తవారింటికి పంపేరు

మూడునెలల్లో పూర్తికావలసిన యిల్లు సిమ్మెంటు కొరత కారణంగా మరో నాల్గు నెలలు నిల్చిపోయింది – బ్లాక్‌మార్కెట్లో సిమ్మెంటు రెట్టింపు ధరకు కొనటానికాయన మనస్సంగీకరించలేదు–

ఈలోగా దండల పెళ్ళిచేసుకుని కోడలితో సహా కాళ్ళమీద పడ్డాడు సుందరం. ఈమాటు తనతోపాటు మాణిక్యంకూడ చాల బాధపడింది.

'కట్నం ఆశ్తే యిచ్చుకోలేరు – పైగా శాఖకూడ వేరు... మీ రొప్పుకుంటారో లేదోనని...' సంజాయిషీ యిచ్చేడు సుందరం.

కోడలు బుద్ధిమంతురాలు . సంప్రదాయ కుటుంబంలోంచి వచ్చింది – ఆపైన చక్కనిదీ–

ఈ కారణాలవల్లే కాబోలు ఎవరూ ఏం మాట్లాడలేకపోయారు.

మళ్ళీ సిమ్మెంటు స్వేచ్ఛా బజార్లో దొరికే సమయానికి ధర పెరిగిపోయింది. నల్లబజారు ధరతో సమానమైంది- అంచేత అనుకున్న దానికంటే మరో పదివేలు ఎక్కువే అయింది యిల్లు పూర్తయ్యేసరికి–

గూడు

[10వ పేజీ తరువాయి]

గృహ ప్రవేశానికి కూతుళ్ళూ, అల్లుళ్ళూ, మనమలూ అంతా వచ్చారు.

పట్టరానంత సంతోషం కలిగిందానాడు మాధవయ్యగార్కి–

అయితే ఆ ఆనందం కూడ ఎంతోకాలం నిలవలేదు.

మరో యిరవై రోజులకే సుందరానికి ట్రాన్స్‌ఫర్ అయ్యింది–

'ఎవ్వరూ లేకపోతే యింత యింటికీ మేమిద్దరమే అయిపోతాం !' అని తన దిగులును వ్యక్తంచేసింది మాణిక్యమ్మ.

నిజమే పిల్లలంతా తమదగ్గరేవున్నపుడు చాలీ చాలని అద్దె గదుల్లోనే కాలం గడిపేశారు– తీరా తమదంటూ ఓ యిల్లు కట్టుకున్నాక ఎవరూ తను దగ్గర లేకుండా పోతున్నారు

'అందుకే సగం అద్దెకిచ్చేట్టుగా కట్టుకుందా మన్నాను- ఇప్పటికైనా మించి పోయిందేముంది- ఈ యిల్లు మీ యిద్దరికీ పెద్దదనిపిస్తే ఓ రెండుగదులున్న మంచి పోర్షన్ దగ్గర్లోనే అద్దెకుతీసుకుని మనిల్లు అద్దెకిస్తే నాలుగువందలైనా మిగుల్తాయి– ఓ విధంగా కొంత అప్పు అయినా తీరుతుంది' అన్నాడు సుందరం.

వెంటనే యేం మాట్లాడలేకపోయారు మాధవయ్యగారు.

స్వంతిల్లు కట్టుకున్నాక కూడ దాన్ని అద్దెకిచ్చి మరో యింట్లో అద్దెకుండడం ఎందుకో తను యిష్టపడలేకపోయాడు తన మౌనాన్ని గ్రహించి కాబోలు సుందరంకూడ మళ్ళీ ఆ ప్రసక్తి తేలేదు

తన బాధను గ్రహించిన మాణిక్యంకూడ ఏం మాట్లాడలేకపోయింది ఎన్నో కలలుగని కట్టుకున్న యింట్లో తామిద్దరూ ఒంటరిగా మిగిలిపోయారు.

నిట్టూర్చేరు మాధవయ్యగారు

"ఇంకా వాకిట్లోనే కూర్చుండిపోయారా? మంచు బాగా పడుతున్నట్లుంది. లోపలికి రారాదూ" లోపల్నించి మాణిక్యమ్మగారి కేకకు ఆలోచన్లను అక్కడితో ఆపి లేచేరు.

ఆ రాత్రి చాలా సేపటివరకూ మాధవయ్యగార్కి నిద్రపట్టలేదు తలనిండా ఆలోచనలే

"నాది నాది అనుకున్నది నీది కాదురా" అన్నారెవరో కవి నిజమే నావాళ్ళనుకున్న పిల్లలంతా ఎవరి సంసారాలు వాళ్ళు చేసుకుంటూ ఎక్కడెక్కడో వున్నారు మరి యింతలా మమకారాన్ని పెంచుకున్న యీ యిల్లు కూడ తనదెలా అవుతుంది ? ఒక జీవితమంతా కూడబెట్టిన దాంటో స్థలం కొనగలిగేడు తను ఇంటికోసం తీసుకున్న అప్పంతా కొడుకు తీర్చాల్సిందే–

మరో రెండురోజులపాటు అవే ఆలోచనలు !

మూడోనాడు ఓ నిశ్చయానికొచ్చి భార్యను కేకేశారు.

'పక్కవీధిలో రెండుగదుల పోర్షనొకటి ఖాళీ అయిందట మాణిక్యం ఓసారి వెళ్ళి చూసొస్తే .'

మాణిక్యమ్మగారు ఆశ్చర్యంగా చూశారాయనవంక

'సుందరం మాటలు మనసులో పెట్టుకోకండి' అని ఏదో అనబోయింది.

'లేదు మాణిక్యం అప్పుకూడ తీరాలిగా'

మాధవయ్యగారి గొంతు బొంగురుపోయింది.

ఆ ముఖంలో రాజీ కన్పించిందామెకు ★